


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com



ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
సోమవారం | 29 | జూలై | 2024 | పేజీలు : 8


# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా

**ఇండ్ల స్థలాలు, అక్రిడేషన్‌తో పాటు హెల్త్ కార్డులు అందించేందుకు సత్వర చర్యలు తీసుకుంటా**

**వరంగల్ జర్నలిస్టుల ఇంటి స్థలాల విషయమై ఎమ్మెల్యేలు, మంత్రుల సహకారంతో సీఎం దృష్టికి తీసుక వెళ్తా**

**తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి**

**గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్‌లో ఘన సన్మానం**

హనుమకొండ , జూలై 28, మేజర్ న్యూస్: జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తూ , సమస్యల సాధనకు చర్యలు తీసుకుంటానని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మీడియా అకాడమీ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారిగా వరం గల్ ప్రెస్ క్లబ్ కు వచ్చిన ఆయన కు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్, టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేవారు. ఈ సందర్భంగా మిగతా 2లో..

# స్థానిక జోష్



**సీఎం ప్రకటనతో గ్రామాల్లో సందడి**

**సర్పంచ్ బరిలో ఉండేందుకు ఉవ్విళ్లూరుతున్న యువత**

**ఎవరెవరు పోటీ చేస్తారనే దానిపై చర్చలు**

**సర్పంచ్ పదవిని ఆశించే వారంతా యాక్టివ్**

**ఎన్నికలకు అధికారుల కసరత్తు**

**పోటీకి సిద్ధమవుతున్న ఆశావహులు**

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, జూలై 28: మళ్లీ ఎన్నికల సందడి మొదలైంది. సీఎం రేవంత్ రెడ్డి ప్రకటనతో ఆశావహుల్లో జోష్ పెరిగింది. ఇప్పటికే అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికలు ముగియగానే పంచాయతీ ఎన్నికలకు అధికారులు కసరత్తు చేస్తున్నారు. సర్పంచుల పదవీ కాలం పూర్తియిన ఆరు నెలలు అవు తుండగా ఎంపిటీసీ, జెడ్పీటీసీల పదవీ కాలం ఈనెల 4వ తేదితో ముగిసింది. పంచాయతీ ఎన్నికలు త్వరలో మిగతా 2లో..

# శిధిలావస్థలో ఉన్న ఇండ్లను ఖాళీ చేయాలి

**ప్రజలు అధికారులకు సహకరించాలి**

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

8లో





# ఓసి 3లో నిలిచిపోయిన బొగ్గు ఉత్పత్తి

**పది రోజులుగా పని స్థలాల్లో నిలిచిన వరదనీరు**

**విధులకు దూరంగా కాంట్రాక్టు కార్మికులు**

2లో

# మానవత్వం చాటుకుంటున్న మానుకోట పోలీస్

**దివ్యాంగుడు నాగన్న, తల్లి బక్కమ్మకు ఇంటిని నిర్మించిన పోలీసులు**

**శభాష్ మానుకోట పోలీస్ అంటూ హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు**

5లో



# స్థానిక జోష్

మొదటి పేజీ తరువాయి..

నిర్ణయిస్తామని, ఆగస్టు మొదటి వారంలోగా ఓటర్ల జాబితా సిద్ధం చేయాలంటూ సీఎం రేవంత్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడం తో పాటు బీసీ కమిషన్ నివేదికతో సిద్ధంగా ఉండాలని సూచించారు. దీంతో అందరి దృష్టి గ్రామ పంచాయతీ ఎన్నికల పై పడింది. అయితే రైతు రుణ మాఫీ పూర్తయ్యాకే ఎన్నికల కు వెళ్లాలన్న అలోచన తో కాంగ్రెస్ పార్టీ ఉందనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. ఇటీవల లక్ష లోపు రుణ మాఫీ చేసిన ప్రభుత్వం ఆగస్టు 15వ తేదిలోగా 2 లక్షల లోపు రుణ ప్రక్రియ పూర్తయ్యాకే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిం చాలన్న ఆలోచనల్లో ఉందనే వ్యాఖ్యలు వ్యక్తం అ వుతున్నాయి. ఇప్పటికే ఎంపిటిసి , జెడ్పిటిసిల పదవీ కాలం కూడా ముగిసింది. త్వరలో ము న్సి పల్ కౌన్సిలర్ల గడువు కూడా ముగియనుంది. ఈ నేపథ్యంలో సిఎం రేవంత్ రెడ్డి స్థానిక ఎన్నికల కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం అశావహులలో సందడి నెలకొంది.

## అశావహులలో జోష్....

పోటీకి సిద్ధమవుతున్న అశావహులలో జోష్ నెలకొంది. యువతరం ఈసారి సర్పంచ్ బరిలో ఉండేందుకు ఉవ్విళ్లూరుతున్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణపైవస్తున్న వార్తలతో యువతలో జోష్ నెలకొంది. పార్టీల వారీగా సర్పంచ్ పదవిని ఆశించే వారంతా యాక్టివ్ అయ్యారు. దీంతో గ్రామాల్లో ఎన్నికల సందడి మొదలైంది. ఎవరెవరు పోటీ చేస్తారనే దాని పైనే చర్చ జరుగుతుంది.

## కసరత్తు షురూ..

సీఎం రేవంత్రెడ్డి ప్రకటనతో అధికారులు కసరత్తు పై దృష్టి సారించారు. ఉమ్మడి జిల్లా లో అసెంబ్లీ ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేశారు. వాటికి అదనంగా మరి కొన్ని బూత్ లు అవసరమ వుతాయని అధికారులు భావిస్తున్నారు. ఇందు కోసం వివరాలు సేకరించడానికి సిద్ధమమైన్నారు. ఇటీవల ఎన్నికల్లో ఒక్కో గ్రామంలో రెండు నుంచి నాలుగు బూత్‌లను ఏర్పాటు చేయగా పంచాయతీ ఎన్నికలకు సంబంధించి వార్డుల వారీగా కేంద్రాలను ఏర్పాటు చేయాల్సి ఉంది. అదనపు పోలింగ్ కేంద్రాలు, ఎంత మేర సిబ్బంది అవసరం వంటి వివరాలు సేకరిస్తున్నారు. ఓటర్లను వార్డుల వారీగా విభజించి ఎన్ని బూతులు అవసరం అనే దానిపై ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తా



మొదటి పేజీ తరువాయి..

జర్నలిస్టు నాయకులు సమస్యలను మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుక వచ్చారు. ముఖ్యంగా మూడు దశాబ్దాలుగా వరంగల్ జర్నలిస్టులు ఇండ్ల స్థలాల కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కె . శ్రీనివాస్ రెడ్డి మా ట్లాడుతూ ఇండ్ల స్థలాలు, జర్నలిస్టులకు అక్రడేషన్స్‌తో పాటు హెల్త్ కార్డులు అందచేసేందుకు సత్వర చర్యలు తీసుకుంటామని చెప్పారు. చాలా చోట్ల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు రాక ఇబ్బందులు పడుతున్నారని వాటి పరిష్కారం కొరకు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోతాననితెలిపారు. వరంగల్ జర్నలిస్టుల ఇంటి స్థలాల విషయమై త్వరలోనే స్థానిక ఎమ్మెల్యే , మంత్రుల సహకారంతో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. కార్య క్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్య క్ష, కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్, టియూడబ్ల్యూజే (ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, జిల్లా ప్రధాన కార్యదర్శితోట సుధాకర్, కోశాధికారి పురుషోత్తం, వరంగల్ జిల్లా, అధ్యక్ష కార్యదర్శులు రామ చందర్, దుర్గాప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకణాల సంతోష్, వేణు మాధవరావు, ప్రెస్ క్లబ్ , యూనియన్ నాయకులు, సినియర్ జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

## ఓసి 3లో నిలిచిపోయిన బొగ్గు ఉత్పత్తి

గణపురం జులై 28 మేజర్ న్యూస్ సూర్య: గత పది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని పరుశురాంపల్లి సమీపంలోనున్న ఓసి త్రీ లో బొగ్గు ఉత్పత్తి పూర్తిగా నిలిచిపోయింది. పని స్థలాల్లో భారీగా వర్షపు నీరు నిలవడంతో పనులు ముందుకు సాగడం లేదు గత పది రోజులుగా ఎడతెరిపి లేని వర్షాలు కురుస్తుండడంతో ఓసి లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులను పనులకు రావద్దని యాజమాన్యం చెప్పడంతో ఎవరు విధులకు వెళ్లడం లేదు. కాంట్రాక్టు కార్మికులకు ఆఫ్ మస్టర్ చెల్లిస్తున్నట్లు తెలిసింది. అదేవిధంగా కాంట్రాక్టు సంస్థలో ఇతర ప్రాంతాల నుండి వచ్చిన కార్మికుల కు నెల రోజుల్లో నాలుగు రోజులు సెలవు దినాలుగా ప్రకటించినట్లు సమాచారం. పది రోజులుగా బొగ్గు ఉత్పత్తి నిలిచిపోవడంతో సంస్థకు భారీ నష్టం వాటిల్లింది. వర్షాలు తగ్గుముఖం పడితేనే బొగ్గు తీసే ప్రక్రియ ప్రారంభమయ్యే అవకాశం ఉంది.

# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

### అన్ని వర్గాల ప్రజలకు అభ్యున్నతి

### పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

ఆత్మకూరు జూలై 28, (సూర్య న్యూస్) :ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యంగా పనిచేస్తూ అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే ధ్యేయమని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. పరకాల నియోజకవర్గం లోని అనారోగ్యానికి గురై చికిత్స పొందిన ఆత్మకూరు , దామెర మండలాల లోని వివిధ గ్రామాలకు చెందిన 56 మంది లబ్ధిదారులకు16 లక్షల19500 వేల రూపాయల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆదివారం ఆత్మకూరు మండలకేంద్రంలో గల రైతు వేదికలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం





కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్ని నిధులైనా వెచ్చించేందుకు సిద్ధంగా ఉందన్నారు,అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరపున బాధ్యతగా నేరుగా ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా ఆర్థిక సాయం అందజేస్తున్నామని తెలిపారు అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారుతెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి పేదవాడికి,పార్టీలకు అతీతంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తున్నారని అన్నారు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి అర్హులైన పేదలకు న్యాయం జరుగుతుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తూన్నామని అన్నారు .సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి లబ్ధిదారుల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు బీరం సుధాకర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ ఎరుకొండ రవీందర్ గౌడ్, మాజీ ఎంపీపీ మార్క సుమలత రజనీకర్, మాజీ ఎంపిటిసి కమలాపురం రమేష్, మాజీ జెడ్పిటిసి కక్కర్లరాధికా రాజు, మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, జిల్లా ఓ బి సి కోఆర్డినేటర్ దేవరాజ్, భయ్యా కుమారస్వామి, భయ్యా తిరుపతి, నాగేల్లి సామెల్, ఉప్పుల సుదర్శన్ , ముద్దం సాంబయ్య ,బరుపట్ల కిరీటి, హుస్సేన్ , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ ప్రక్కన ప్రమాదకరంగా

# ఉన్న చెట్లు తొలగింపు



ఏటూరు నాగారం జులై 28. మేజర్ న్యూస్ సూర్య: ఏటూరునాగారం నుండి చిన్నబోయిన వెళ్లే రహదారి ప్రక్కన ప్రమాదకరం గా చెట్లు ఉండటం వలన, ప్రయాణికులు అన్ భయబ్రాంతులకు గురి అవుతున్నట్టు బ్లడ్ డోనర్స్ దృష్టికి రాగ వాటిని జేసీబీ సహాయం తో తొలగించటం జరిగింది. మానవతావాది రామన్నగూడెం బండారి రంజిత్ జేసీబీ పంపడం జరిగింది. రోడ్డు కి ఇరువైపులా ఉన్న చెట్లు గత వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు దెబ్బతిన్న చెట్లు కృంగిపోయి కింద పడిపోయే విధంగా ప్రమాదకరంగా ఉండడంచేత. గత మూడు రోజుల క్రితం ఇట్టి మార్గంలో పోతురాజు. బోరు వద్ద భారీ చెట్టు కృంగిపోయి ప్రమాదకరంగా వంగి ఎవరు పట్టించుకోకపోవడంతో చెట్టు కూలడంతో అట్టి మార్గంలో ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారుడు జాంగిర్ మీద చెట్టుప డి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన. చోటు చేసుకున్న విషయం తెలిసిందే. మరల ఇలాంటి సంఘటనలు పునర్వాతా కాకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా. స్పందించి ప్రమాదకరంగా ఈ కార్యక్రమం లో బ్లడ్ డోనార్ సయ్యద్ వహీద్, జాతీయ మానవ హక్కుల కమిషన్ అధ్యక్షులు. జర్నలిస్ట్ యూనియన్ ములుగు జిల్లా ఉపాధ్యక్షులు గంపల శివకుమార్, మహేష్, జేసీబీ డ్రైవర్ శంకర్ పాల్గొన్నారు.

## అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం ఇవ్వద్దు

### ముమ్మరంగా వాహనాల తనిఖీలు

### ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి



తాడ్వాయి జూలై 28 మేజర్ న్యూస్ సూర్య: అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం ఇవ్వద్దని ఎస్ ఐ శ్రీకాంత్ రెడ్డి సూచించారు. ఆదివారం అయన తన సిబ్బందితో కలిసి బయ్యేక్కపేట క్రాస్ వద్ద ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించటం జరిగింది.ప్రతి వాహనంను అపి క్షుణ్ణంగా సోదాలు నిర్వహిస్తూ వాహన దారుల యొక్క వివరాలు తెలుసుకోవటం రెండు రోజుల క్రితం తాడ్వాయి,గుండాల సరిహద్దు అడవుల్లో జరిగిన ఎన్కౌంటర్లో మావోయిస్టు మృతి చెందిన విషయం తెలిసిందే మరి కొంతమంది మావోయిస్టులు పారిపోయారు.పోలీసు బలగాలకు,మావోయిస్టు లకు జరిగిన ఎదురు కాల్పులను దృష్టిలో ఉంచుకొని వాహన తనిఖీలు చేపట్టుతున్నామని సారలమ్మ గుత్తి కోయ గుంపు లో కార్డెన్ సెర్చ్ నిర్వహించారు.ఎవరైనా అపరిచిత వ్యక్తులు వస్తే సమాచారం అందించాలని అనంతరం జంపన్న వాగు వరద ఉధృతిని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సివిల్,సిఆర్పిఎఫ్ సిబ్బంది సాంబయ్య,రమేష్, వెంకటేశ్వర్,తదితరులు పాల్గొన్నారు.



# వర్షాకాలంలో ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలి

### బొగ్గుల వాగును పరిశీలించిన పోలీసులు

### గొత్తి కోయ గుంపులో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం నిర్వహణ

ములుగు, సూర్యా ప్రతినిధి జులై 28 (మేజర్ న్యూస్): భారీ వర్షాల వల్ల వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయని ప్రయాణికులు అప్రమత్తంగా ప్రయాణించాలని ములుగు సిఐ శంకర్, ఎస్సై వెంకటేశ్వర్లు కోరారు. ఆదివారం ఉదయం ములుగు మండలంలోని బొగ్గుల వాగును పరిశీలించారు. వాగు వరద ప్రవాహానికి బ్రిడ్జి మీద పెద్ద ఎత్తున గుంతలు పడగా వరద ఉధృతి కొనసాగుతూనే ఉందని ప్రయాణికులు వంతెన మీద నుండి పోయేటప్పుడు గుంతలో పడి అదుపుతప్పి వరద ప్రవాహంలో కొట్టుకుపోయే ప్రమాదం





ఉందన్నారు. ప్రజలు వాగు దాటే ప్రయత్నం చేయొద్దని సూచించారు. అనంతరం బోడరామయ్య గడ్డ గుత్తి కోయ గుంపులు సందర్శించారు. వారితో కమ్యూనిటీ కాంట్రాక్ట్ ప్రోగ్రాం నిర్వహించి బడి ఈడు పిల్లలందరినీ బడికి పంపించాలని సూచించారు. యువత గుడుంబా, గుట్కా మహమ్మారి బారిన పడకుండా చదువుపై దృష్టి సారించాలని తెలిపారు. కాలం చెల్లిన సిద్ధాంతాలతో మావోయిస్టులు అమాయక ప్రజలను లొంగదీసుకుని విప్లవం పేరుతో ప్రజల ప్రాణాలను పట్టిన పెట్టుకుంటున్నారని ఎవరైనా అనుమానితులు కనపడితే సంచరిస్తే సమాచారం ఇవ్వాలని గుత్తి కోయల కు సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ శంకర్, ఎస్సై వెంకటేశ్వర్ల తో పాటు డి 58 సిఆర్పిఎఫ్ ఇన్స్పెక్టర్ ఈనందర్, సివిల్, సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యమ కారుల హామీపై

## అసెంబ్లీ సమావేశాల్లో ప్రకటన చేయాలి

### టియుఎఫ్ ఆధ్వర్యంలో మహత్మ గాంధీకి

### వినతిపత్రం అందజేసిన తెలంగాణ ఉద్యమకారులు



మల్హార్, జులై 28 మేజర్ న్యూస్ సూర్య: ఉద్యమ కారులకు కాంగ్రెస్ ప్రభుత్వం అభయహస్తం ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు ఈ అసెంబ్లీ సమావేశాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మానిఫేస్టో కమిటీ చైర్మన్, ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు, కేబినెట్ మంత్రివర్గం చర్చించి హామీపై ప్రకటన చేయాలని తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం నాయకులు విజ్ఞప్తి చేశారు. మహనీయుల విగ్రహాలకు వినతిపత్రాలు అందజేశయాలని టియూఎఫ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఇచ్చిన పిలుపు మేరకు ఆదివారం మండల కేంద్రమైన తాడిచర్ల లోని మహత్మ గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు అభయహస్తం ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఇచ్చిన హామీ మేరకు ఉద్యమ కారుల గుర్తింపు, 250 గజాల ఇంటి స్థలం, ఫింఛన్, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి జార్ఖండ్ తరహాలో ఉద్యమ కారులకు న్యాయం జరిగేలా చూడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టియూఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలోజు సత్యనారాయణ, జిల్లా ఉపాధ్యక్షు బోయిని రాజయ్య యాదవ్, మండల అధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్, ప్రదాన కార్యదర్శి బూడిద సతీష్, ఉపాధ్యక్షులు చొప్పరి రాజు, జిల్లా అధ్యక్షురాలు గడ్డం సమ్మక్క, టియూఎఫ్ రాష్ట్ర నాయకురాలు దుబాసి పార్వతి, నాయకులు జునగరి పద్మ, గుంటుకు వసంత, షేక్ చాంద్ పాషా, మీనుగు నాగయ్య, కోట నవీన్, బండారి శంకరయ్య, ఊట్నూరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అనాధ విద్యార్థినికి చేయూత



గీసుగొండ జులై 28 మేజర్ న్యూస్ (సూర్య): ఖమ్మం జిల్లా, తిరుమలాయపాలెం మండలం, బచ్చోడు గ్రామానికి చెందిన కొమర సాత్విక అనే నిరుపేద అనాధ విద్యార్థిని హైదరాబాద్ లోని వర్ధమాన్ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ చదువుతోంది. దురదృష్టవశాత్తు ఆమె తల్లిదండ్రులిద్దరూ మరణించడంతో ఎవరూ లేని ఆమె కాలేజీ ట్యూషన్ ఫీజు హాస్టల్ ఫీజు చెల్లించడానికి ఆర్థికఇబ్బందులు పడుతోంది.ఆ విద్యార్థిని దయనీయస్థితిని, గీసుకొండ గ్రామానికి చెందిన సదరు విద్యార్థిని పెద్దమ్మ అయిన కత్తి హేమలత, ఎన్నో సేవా కార్యక్రమాలతో, దానధర్మాలతో మానవత్వానికి కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తున్న గీసుకొండ గ్రామ శ్రీమంతుడు పెగళ్ళపాటి లక్ష్మినారాయణ కు వివరించి,ఆ అనాధ విద్యార్థినికి తగిన చేయూతనివ్వాలని అభ్యర్థించగా, పెగళ్ళపాటి గీత - లక్ష్మినారాయణ దంపతులు వెనువెంటనే స్పందించి ఆ విద్యార్థినికి ఒకసంవత్సరం హాస్టల్ ఫీజు చెల్లించడానికై రూ50,000/- ల ఆర్థికసహాయాన్ని అందజేశారు.ఈకార్యక్రమంలో కర్ణకంటి రజిత - రాంమూర్తి దంపతులు పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి మత్స్యకారుడు మృతి



కమలాపూర్ జూలై 28 మేజర్ న్యూస్ : మండల కేంద్రంనికి చెందిన మౌటం రాజేష్(26) వృత్తిలో భాగంగా చేపలు పట్టడానికి కమలాపూర్ పెద్ద చెరువులోకి వెళ్లి వలవేసి చేపలు పడుతుండగా ప్రమాదవశాత్తు వల కాళ్లకు చుట్టుకొని నీటిలో మునిగిపోయాడు. రాజేష్ తో పాటు చేపల వేటకు వెళ్లిన బండి రాంబాబు, బండి రమేష్ గమనించి నీటిలో రాజేష్ ను వెతకగా వల కాళ్లకు చుట్టుకుని ఉన్న రాజేష్ ను బయటకు తీసి హుటాహుటిన కమలాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురాగా డాక్టర్ రవి ఈసీజీ తీయగా ఎలాంటి స్పందన లేకపోవడంతో మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. మృతునికి భార్య , కుమారుడు కుమార్తె ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం

### పేద ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుంది



గీసుగొండ జులై 28 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 18 మంది లబ్ధిదారులకు 6లక్షల 71వేల రూపాయల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆదివారం కోనయమాకుల గ్రామంలో గల రైతు వేదికలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు.పేదలకు కూడా కార్పొరేట్ స్థాయిలో వైద్యం అందాలనే ఉద్దేశ్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సీఎం సహాయ నిధి పథకం ద్వారా సహకారం అందిస్తున్నారని పేర్కొన్నారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్ని నిధులైనా వెచ్చించేందుకు సిద్ధంగా ఉందన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో కొమురారెడ్డి,దుపాకి సంతోష్ ,జన్ను రాజు తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో ఒకరి మృతి



చెన్నారావుపేట జులై 28 (సూర్య మేజర్ న్యూస్): మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కుక్కల సదయ్య (48) ఆదివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. మృతుడికి భార్య సరూప, కుమారుడు శ్రీనులు ఉన్నారు. సదయ్య హఠాత్ మరణంతో గ్రామంలోని ప్రజలు, బంధుమిత్రులు కన్నీరు, మున్నీరు అయ్యారు. అందరితో చనువుగా మాట్లాడుతూ ఉండే సదయ్య మరణించడం చాలా బాధాకరమని గ్రామస్తులు ఆవేదన చెందారు. ఉదయం కూడా ఇరుగుపొరుగు వారిని పలకరించి మాట్లాడి హఠాత్తుగా గుండెపోటుతో మరణించడం చాలా బాధాకరమని ఆందోళన చెందారు. చివరిసారిగా సదయ్య అంత్యక్రియల్లో గ్రామస్తులు, బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు.

## ఆదర్శ పాఠశాలలో వంట మనిషికి ఖాళీలు

### ఎంఈఓ రత్నమాల



ఖానాపూరం జులై 28మేజర్ సూర్య న్యూస్ : ఖానాపూర్ లోని బుధరావుపేట ,చెనారావుపేట లోని అమీనాబాద్, నెక్కొండ మండలాలకి సంబంధించిన మోడల్ పాఠశాలలో వంట మనిషి , సహాయ వంటమనిషి పోస్టులకి దరఖాస్తు చేసుకోవాల్సిందిగా మండల విద్యాధికారి రత్నమాల తెలిపారు. వాచ్ ఉమన్ కి పదవ తరగతి అర్హత తో పాటు సెక్యూరిటీ గా పనిచేసిన అనుభవం ఉండాలి. హెడ్ కుక్ పోస్టుకి పదవ తరగతి అర్హత తో పాటు ఏదైనా ఏజెన్సీ లో లేదా సంస్థలో వంట చేసిన అనుభవం ఉండాలి.ఇక సహాయక వంట మనిషి పోస్టుకి 7 వ తరగతి అర్హత ఉండాలి.పైన తెలిపిన విద్యార్హతలు కలిగిన 18 నుండి 45 సంవత్సరాలు మధ్య వయస్సు ఉన్న స్థానిక మండల మహిళలు దరఖాస్తులను ఆయా మండల విద్యా వనరుల కేంద్రంలో 30 తేదీ లోగా సమర్పించగలరు. బుధరావుపేట లో 2 సహాయక వంట పోస్టులు, అమీనాబాద్ లో 1 వాచ్ ఉమెన్ , 1 హెడ్ కుక్ పోస్టు ఉండగా , నెక్కొండలో 1 హెడ్ కుక్- 1 సహాయక వంట మనిషి పోస్టులు ఖాళీగా ఉన్నాయి. మండల త్రి సభ్య కమిటీ ద్వారా ఇంటర్వ్యూ, డెమో నిర్వహించి ఎంపిక చేస్తారు.

# వర్షాకాలం స్పెషల్..!

### బోడ కాకరకాయకు భలే డిమాండ్

### ఆరోగ్యానికి ఔషధంలా పనిచేస్తుంది



వెంకటాపురం నూగూరు జులై 28 సూర్య మెజర్ న్యూస్ : బోడ కాకరకాయకు మార్కెట్లో మంచి గిరాకీ ఉంది. ఏడాదిలో కేవలం నెల నెలన్నర రోజులు మాత్రమే ఇది మార్కెట్కు వస్తుంది. ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ఈ సీజనల్ కూరగాయ బోడకాకరకాయను కనీసం ఒక్కసారైనా తినాలని వైద్య నిపుణులు చెబుతున్నారు. ప్రస్తుతం అన్ని మార్కెట్లలో బోడ కాకర విక్రయానికి వస్తుంది. కిలో రూ.380 నుంచి రూ.400 వరకు ధర పలుకు తోంది. రసాయనాలు లేకుండా పండే ఈ బోడ కాకర ధర చికెన్ కంటే కూడా ఎక్కువే అయినప్పటికీ, ప్రజలు దీన్ని కొనడానికి ఆసక్తి చూపుతున్నారు. ఎందుకంటే.బోడ కాకర కాయతో బోలెడన్ని ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. కేవలం వర్షా కాలంలో మాత్రమే విరివిగా లభించే ఈ బోడ కాకర కాయ కూర వండుకుని తింటే ఆరోగ్యానికి కలిగే లాభాలు అన్నీ ఇన్నీ కావు. బోడకాకరకాయలో విటమిన్లు ఏ, సీ, కే సమృద్ధిగా ఉంటాయి.మలబద్ధకం, ఉబ్బరం వంటి సమస్యలను తగ్గిస్తుంది. బ్లడ్ప్రెషర్ కంట్రోల్లో ఉంచుతుంది. ముఖంపై మొటిమలు, తామర వంటి చర్మ సమస్యలకు ఉపయోగపడుతుంది. బరువు తగ్గాలనుకునేవారు బోడకాకరకాయలను ఆహారంలో చేర్చుకుంటే మంచి ఫలితం ఉంటుంది. బోడకాకరకాయ ఇన్ఫెక్షన్లు, జలుబు, దగ్గు నుంచి రక్షణ కల్పిస్తుంది. తలనొప్పి, చెవి నొప్పి వంటి సమస్యలు కూడా తగ్గుముఖం పడతాయి.డయాబెటిస్ వ్యాధిగ్రస్తులకు బోడ కాకరకాయ మంచి ఎంపిక. దీనిలోని ఫైబర్తో పాటు అధిక నీటి శాతం షుగర్ పేషెంట్లకు మేలు చేస్తుంది. బోడ కాకరకాయలో మంచి మొత్తంలో మొక్కల ఇన్సులిన్ ఉంటుంది. అందుకని డయాబెటిక్ రోగులకు ఇది సరైన ఎంపికగా పరిగణిస్తారు. శరీరంలో క్యాన్సర్ కలిగించే ఫ్రీ రాడికల్స్ ను తొలగించడానికి బోడ కాకరకాయ అద్భుతంగా పనిచేస్తుంది. ఇది విటమిన్ సి , సహజ యాంటీ-ఆక్సిడెంట్స్ కు గొప్ప మూలం. శరీరంలో పేరుకుపోయిన టాక్సిన్స్ ను తొలగించి క్యాన్సర్ వచ్చే అవకాశాలను తగ్గిస్తుంది. బీటా కెరోటిన్, లుటీన్, జాంక్సెథిన్ వంటి ఫ్లేవోనైట్ వంటి పోషకాలు బోడ కాకరకాయలో పుష్కలంగా ఉంటాయి. ఈ మూలకాలన్నీ చర్మానికి చాలా మేలు చేస్తాయి. వృద్ధాప్యాన్ని నివారిస్తాయి.బోడ కాకరకాయలో కేలరీలు చాలా తక్కువగా ఉంటాయి. అలాగే దీనిలో ఫైటోన్యూట్రియెంట్లు అనే యాంటీ ఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి అనేక వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయి. 100 గ్రాముల బోడ కాకరకాయలో 17 గ్రాముల కేలరీలు మాత్రమే ఉంటాయి. అందువల్ల ఇది బరువు తగ్గడంతో కూడా తోడ్పడుతుంది.

## పడకేసిన పల్లె జనం

### -పట్టించుకోని ప్రభుత్వ అధికారులు

### - మాల మహానాడు ప్రచార కార్యదర్శి పల్లికొండ యాదగిరి



మంగపేట, జులై 28, సూర్య(మేజర్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర మాల మహానాడు ప్రచార కార్యదర్శి పల్లికొండ యాదగిరి ప్రభుత్వ దావఖానల పరిస్థితి , ప్రభుత్వ అధికారుల తీరు పై ఆదివారం ఒక ప్రకటనలో మండి పడ్డారు. మంగపేట మండలంలోని రాజుపేట పరిధి లో సుమారు 15 గ్రామాల ప్రజలు ఇంటికి ఇద్దరు చొప్పున విష జ్వరాల బారిన పడుతున్నారని అన్నారు. గ్రామాల్లో సరి అయిన దోమల నివారణ చర్యలు లేకపోవటం కారణం అయితే జ్వరాలు వచ్చాక రాజుపేట పరిధిలోని గ్రామాల ప్రజలు బ్రాహ్మణ పల్లి లోని ప్రభుత్వ దవాఖానా కు వెళ్తున్నప్పటికి, అక్కడ ఎటువంటి వసతులు, రక్త పరీక్షలు, సమయానికి డాక్టర్స్ అందుబాటులో ఉండటం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా చుంచుపల్లి వైద్యశాలకు వెళ్తే మంగపేట వెళ్ళండి, మంగపేట వెళ్తే ఏటూరునాగారం ప్రభుత్వ వైద్యశాలకు వెళ్ళండి అని చెబుతున్నారని అన్నారు. ఒక వైపు ప్రజలు విష జ్వరాల బారిన పడుతుంటే సంబంధిత అధికారులు మాత్రం జిల్లా కేంద్రంలో ఉంటూ ఎక్కడ డెంగి లేదు, మలేరియా లేదు, చికెన్ గున్యా కేసులు లేవు అంటూ సామాజిక మాధ్యమాల ద్వారా దంపుడు ఉపన్యాసాలు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రజలు ప్రైవేటు దవాఖానలలో లక్షలు ఖర్చు చేసి ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ దావాఖానాలలో అన్ని వసతులు కల్పించి సంబంధిత అధికారులు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలని డిమాండ్ చేశారు.

### జనగామ జిల్లా ఎస్ఎఫ్ఐ అధ్యక్ష్య, కార్యదర్శి పై పెట్టిన

## అక్రమ కేసులు

## బేషరతుగా ఎత్తివేయాలి

### ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడతారా ?

### -ఎస్ఎఫ్ఐ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్



భూపాలపల్లి రూరల్ జూలై 28 మేజర్ న్యూస్ సూర్య: తెలంగాణ రాష్ట్ర బడ్జెట్లో ప్రభుత్వం విద్యారంగానికి కేటాయించిన నిధులు పై ప్రశ్నించినందుకు అక్రమ కేసులు పెడతారని భూపాలపల్లి జిల్లా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ మండిపడ్డారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతు జనగామ జిల్లా కేంద్రంలో బడ్జెట్ ప్రతులను దగ్ధం చేయడం జరిగిందని అన్నారు. విద్యారంగానికి అదనపు బడ్జెట్ కేటాయింపులు చేయాలని ఆందోళనలలో పాల్గొంటే జనగామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సై శ్వేత పై ఒత్తిడి తెచ్చి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు సందీప్ జిల్లా కార్యదర్శి ధర్మభిక్షం పై అక్రమ కేసులు నమోదు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు..?.ఈ అక్రమ కేసులు తక్షణమే బేషరతుగా ఎత్తివేయాలని ఎస్ఎఫ్ఐ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కమిటీ డిమాండ్ చేశారు .రాష్ట్ర బడ్జెట్లో నిధులు విద్యారంగానికి తక్కువ కేటాయింపులు చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో 15% నిధులు తాము విద్యారంగానికి కేటాయిస్తామని వాగ్దానం చేశారని అన్నారు. కానీ ఆచరణలో 7.3% మాత్రమే కేటాయించడం జరిగిందన్నారు. ఎస్ఎఫ్ఐ రాష్ట్ర పిలుపు కంటే ముందురోజే కేంద్ర బడ్జెట్లో అన్యాయం జరిగిందని కాంగ్రెస్ పార్టీ ఆందోళన చేపట్టారని కానీ కాంగ్రెస్ నాయకులపై ఎందుకు కేసులు నమోదు చేయలేదని మండిపడ్డారు . విద్యార్థి నాయకులపై కుట్ర పూరితంగా పెట్టిన కేసులు ఎత్తివేయాలి డిమాండ్ చేశారు. లేనియెడలో రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# మానవత్వం చాటుకుంటున్న మానుకోట పోలీస్

### దివ్యాంగుడు నాగన్న,తల్లి బక్కమ్మకు
### ఇంటిని నిర్మించిన పోలీసులు
### శభాష్ మానుకోట పోలీస్ అంటూ హర్షం వ్యక్తం
### చేస్తూ కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు



నర్సింహుల పేటజూలై 28 సూర్యా మేజర్ న్యూస్. మానవత్వం చాటుకుంటున్న మానుకోట పోలీస్ లు. దివ్యాంగుడు నాగన్న, తల్లి బక్కమ్మ లకు ఇంటిని నిర్మించిన పోలీసులు,శభాష్ మానుకోట పోలీసు అంటూ హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపిన ప్రజలు. ఉద్యోగ ధర్మాన్ని పాటిస్తూ సామాజిక రుగ్మతలను రూపు మాపడమే కాదు మానవీయ కోణాన్ని ఆవిష్కరించడంలో మాకు మేమే సాటి అని నిరూపిస్తున్నారు మానుకోట జిల్లా పోలీస్ లు.జిల్లా ఎస్పీగా బాధ్యతలు చేపట్టిన సుధీర్ రామ్ నాద్ కేకూన్ ఐపీఎస్ తన మార్కు చూపిస్తూ జిల్లాలో గుడుంబా,నల్ల బెల్లం,గంజాయి సాగు రవాణాపై ఉక్కుపాదం మోపుతూ అక్రమార్కుల గుండెల్లో వణుకు పుట్టిస్తున్నారు.జిల్లా లో వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు ప్రమాదాల బారిన పడి అమాయక కుటుంబాలు రోడ్డున పడటం తో చలించిన ఎస్పీ రోడ్ల మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నారు. అదేవిధంగా దీన స్థితి లో వున్నా రోడ్డు ప్రమాద బాధిత కుటుంబాలకు నిత్యావసర వస్తువులు, ఇతర సామాగ్రి, అటవీ ప్రాంత యువకులు కి వాలీ బాల్, క్రికెట్ కిట్స్ అందివ్వడం లాంటి సామజిక కార్యక్రమాలు చేస్తు కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా ప్రజలకు మరింత చేరువవుతూ మానవీయతను చాటుకుంటున్నారు.అసాంఘిక కార్యకలపాల పై దృష్టిని కేంద్రీకరించే పోలీస్



బాస్ కు నర్సింహుల పేట మండలం పెద్ద నాగారం గ్రామానికి చెందిన మందుల నాగన్న అంధత్వం గల వ్యక్తి దీనస్థితి నీ గురించి స్థానిక ఎస్ ఐ గండ్రతి సతీష్ ద్వారా విషయాన్ని తెలుసుకున్నారు.ఎస్పీ ఆదేశాలతో తన సిబ్బందితో కలిసి పెద్ద నాగారం గ్రామానికి చేరుకుని నాగన్న, తల్లి బక్కమ్మ దీనస్థితి నీ చూసి చలించిన ఎస్ ఐ తక్షణ సహాయంగా కొన్ని నిత్యావసర వస్తువులను అందించడం తో పాటు బాధితుడికి ఉండటానికి ఇల్లు లేని విషయాన్ని ఎస్పీ దృష్టికి ఎస్ ఐ సతీష్ తీసుకెళ్లారు.స్పందించిన ఎస్పీ ఇంటి నీ నిర్మించి ఇచ్చే ప్రయత్నానికి శ్రీకారం చుట్టారు.తన వంతుగా సహాయం చేయడం తోపాటు నర్సింహుల పేట స్టేషన్ సిబ్బంది కొంత మంది దాతలను ముందుకొచ్చేల చేశారు.ఎస్పీ సహాయ సహకారాలతో పాటు దాతల సహకారంతో ఇంటి నిర్మానాన్ని పూర్తి చేసారు.స్వయంగా జిల్ల ఎస్పీ సుధీర్ రంనాధ్ కేకేన్ ఐపీఎస్ పెద్ద నాగారం గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబ సభ్యులు చేస్తున్న గృహ ప్రవేశానికిహాజరయ్యారు. తమ సహకారం ఆ కుటుంబానికి ఏళ్ల వేళలా ఉంటుందని భరోసా కల్పించారు.మానవీయ కోణంలో స్పందించి సహాయం అందించడంలో తోడ్పాటు ఇచ్చిన జిల్లా ఎస్పీకి బాధిత కుటుంబం తోపాటు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ



కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ డీఎస్పీ సురేష్, సీఐ సంజీవ్, ఎస్ ఐ సతీష్ పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అమర జవాన్‌ల సేవలు చిరస్మరణీయం

### వారి త్యాగాలు యువతకు స్ఫూర్తి కావాలి
### భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు
### అమర జవాన్‌లకు ఘన నివాళి

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జులై 28 మేజర్ న్యూస్: దేశం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలు నేటి యువత పూర్తిగా తీసుకొని దేశానికి సేవలు అందించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు₹ అన్నారు. ఆదివారం భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఎంట్రన్స్





గేటు వద్ద ఉన్న అమర జవాను స్థూపం వద్ద మాజీ సైనికుల ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కాంగ్రెస్ పార్టీ నేతలతో కలిసి హాజరయ్యారు. అనంతరం అమర జవాన్ స్తూపం వద్ద పుష్పగుచ్చాలతో ఎమ్మెల్యే ఘన నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కార్గిల్ యుద్దాన్ని మన దేశం గెలిచి పాతిక సంవత్సరాల వుతుందని అన్నారు. యుద్ధంలో మన సైనికులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి పట్టణ కాంగ్రెస్ నేతలు, పోలీసు అధికారులు ఉన్నారు.



## చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గోపాల్ నాయక్

చెన్నారావుపేట జూలై 28 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు జోరు వీరయ్య మనవడు విరాట్ మహా దేవ్ పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని చిన్నారి విరాట్ మహా దేవ్ ని చెన్నారావుపేట కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్ ఆదివారం ఆశీర్వదించారు.ఈయన వెంట కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు సాధు మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దన రమేష్, యూత్ మండల అధ్యక్షులు బండి హరీష్, నాయకులు కుండె కుమారస్వామి, బొంత శ్రీనివాస్, మంద యాకయ్య గౌడ్, మెంతుల రమేష్, చెవ్వ వెంకటేశ్వర్లు, పోలెపల్లి బిక్షపతి, తోట రాముడు, చెన్నారావుపేట గ్రామ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్క విజేందర్, నాని, భూక్య శ్రీనివాస్, సూత్రపు సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.



# కలిసి పని చేసి ,సమస్యల పరిష్కారానికి కృషి చేద్దాం

**నూతన ఎస్. ఐ. ని మర్యాదపూర్వకంగా కలిసిన**

**కొత్తగూడ ఐజేయు మండల కమిటీ సభ్యులు**



కొత్త గూడ జూలై 28 (మేజర్ న్యూస్ (సూర్య): ప్రజల సమస్యలను వెలికితీసి., వెలుగులోకి తెచ్చే జర్నలిస్ట్ లు, సమస్యల పరిష్కారం కోసం, శాంతిభద్రతల పరిరక్షణ కోసం నిరంతరం పనిచేసే పోలీసులం కలిసి పనిచేద్దాం అని. మండల వ్యాప్తంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కృషిచేద్దాం అని కొత్తగూడ ఎస్ .ఐ పోలోజు కుశ కుమార్ అన్నారు. నూతనంగా కొత్తగూడ ఎస్ .ఐ గా బాధ్యతలు స్వీకరించిన కుశ కుమార్ ను టియు డబ్ల్యూజే (ఐజేయు) కొత్తగూడ మండల అద్యక్షులు షేక్ సల్మాన్ పాషా ఆద్వర్యంలో ఆ..సంఘం నాయకులు,మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్ .ఐ పోలోజు కుశ కుమార్ ను శాలువతో మరియు పూల మొక్క బహుకరించి సత్కరించారు. ఈసందర్భంగా ఎస్ .ఐ పోలోజు కుశ కుమార్ జర్నలిస్ట్ సంఘం నాయకులతో పలు అంశాలపై మాట్లాడారు. ఈ..కార్యక్రమంలో టియుడబ్ల్యూజే (ఐజేయు) మండల అద్యక్షులు షేక్ సల్మాన్ పాషా తో పాటు ఉపాధ్యక్షులు, దేసు వేంకటేశ్వర్లు,ముఖ్య సలహాదారులు పాలడుగు శ్రీదర్ ,జంగల వినయ్ కుమార్ ,ప్రచార కార్యదర్శి ఉబ్బాని శ్రీహరి , తీగల ప్రేం సాగర్ ,గంగిశెట్టి రాకేశ్ , కోశాదికారి బైరబోయిన అశోక్ , నరేశ్ ,దేవెందర్ , తదితరులు పాల్గోన్నారు.

# నల్ల బెల్లం పటిక పట్టివేత



పర్వతగిరి ( జూలై 28 )సూర్య న్యూస్ : గుడుంబా తయారీకి ఉపయోగించే నల్ల బెల్లం పటికను అన్నానం షరీఫ్ నందు పట్టుకున్నట్లు పర్వతగిరి ఎస్ఐ వెంకన్న ఆదివారం తెలిపారు. ఎస్ఐ వివరాల ప్రకారం అన్నారం షరీఫ్ నందు పెట్రోలింగ్ చేయుచుండగా అనుమానాస్పదంగా ఉన్న వెహికల్ ను నెంబర్ ప్లేట్ లేకుండా ఉన్నది గమనించి ఆపగా ఆ వెహికల్ అండి 15 క్వింటాల బెల్లం మరియు 15 కేజీల పట్టిక ఉన్నట్లుగా గమనించారు. దీని విలువ రెండు లక్షల 2,250గా తెలిపారు. డ్రైవర్ రాజేష్ లేబర్ రవి అదేవిధంగా వెహికల్ ని కూడా అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశారని తెలిపారు.

# అడవులను జల్లెడ పడుతున్న పోలీసులు



ఏటూరు నాగారం .జులై28. మేజర్ న్యూస్ సూర్య: మావొయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో ఏటూరునాగారం అడవి ప్రాంతంలోనీ లింగపురం. గోతి కోయ గూడెంలో ఆదివారం విస్తృతంగా తనిఖీలు చేస్తూ అడవులను జలడపడుతున్నారు. అనుమానితులను అదుపులోకి తీసుకొని విచారించి వదిలేస్తున్నారు. గూడాలలో అపరిచిత వ్యక్తులకు ఆశ్రయం కల్పించవద్దని అన్నారు. అనుమానస్పద కొత్త వ్యక్తులు సంచరించినట్లయితే తమకు సమాచారం అందించాలని సూచించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చూస్తూ ఊరుకునేది లేదని చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గూడాలలో వారి ఆరోగ్య పరిస్థితి. సౌకర్యాలు. పిల్లలకు విద్య పలు సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గూడాలలో వృద్ధులు గర్భిణీ స్త్రీలు ఉన్నట్లయితే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రధాన కూడలిల వద్ద వాహన తనిఖీ చేపట్టారు. వాహనాల ధ్రువీకరణ పత్రాలు డ్రైవింగ్ లైసెన్స్. ప్రతి ఒక్క ద్విచక్ర వాహన దారుడు ఎలిమెంట్ ధరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏటూరు నాగారం. ఎస్సై



తాజుద్దీన్. రెండవ ఎస్సై రమేష్ సివిల్. సిఆర్పిఎఫ్ పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

# చెరువును తలపిస్తున్న ప్రధాన రహదారి



మంగపేట, జులై 28, సూర్య(మేజర్ న్యూస్):మంగపేట మండలంలోని రమనక్కపేట గ్రామంలో ప్రధాన రహదారి పై వరద నీరు నిలుస్తుండటంతో వహనదారులు మరియు గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతీ ఏటా వర్షాకాలం వచ్చిందంటే వరద నీరు మొత్తం ప్రధాన రహదారిపై చేరుతుందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుకు ఇరువైపులా సైడ్ కాలువలు లేకపోవడం తోనే ఈ సమస్య వాటిల్లుతుందని ఈ విషయమై సంబంధిత అధికారులకు ప్రతీ ఏటా చెప్పి నెత్తి నోరు కొట్టుకుంటున్న పెడచెవిన పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం ప్రధాన రహదారిపై వందల కొద్ది వాహనాలు తిరుగుతుండటంతో పాదచారులు సైతం ఆ నీళ్ల మీద పడి తీవ్రంగా ఇబ్బంది పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వరద నీరు కారణంగా ప్రధాన రహదారి సైతం నాశనం అవుతుందని వెంటనే సంబంధిత అధికారులు స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు మరియు పలువురు వాహన దారులు కోరుతున్నారు.



# బోనాల జాతరలో భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉంది

**జాతర వేడుకలను ఎంతో ఘనంగా నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం**

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి**

హ నుమకొండ , జూలై 28, మేజర్ న్యూస్ : ప్రతి ఏటా ఎంతో ఘనంగా నిర్వహించే బోనాల జాతరలో భాగస్వామ్యం అవడం చాలా సంతోషంగా ఉందని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం ఖాజిపేట 63 వ డివిజన్ విష్ణుపూరి కాలనీలో ఎఎంతో వైభోపేతంగా జరుగుతున్న శివశక్తి మహంకాళి బోనాల జాతరలో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే కి ఘన స్వాగతం పలికారు. అమ్మ వార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి బోనం సమర్పిం చారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ జాతర వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఘనంగా నిర్వహిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# సంక్షేమ హాస్టళ్ళ సమస్యలను పరిష్కరించాలి



**- సక్రమంగా అమలు కాని మెనూ**

**- శుభ్రత లేని త్రాగే మంచినీరు**

**- హాస్టల్‌లో సర్వేలో**

**కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య**

మరిపెడ,జూలై 28,మేజర్ న్యూస్(సూర్య):మహబూబాబాద్ జిల్లామరిపెడ మండలంలో ఉన్న పలు సంక్షేమ హాస్టల్ ల్లో పేర్కపోయిన పలు సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం(కెవిపిఎస్) మహబూబాద్ జిల్లా ఉపాధ్యక్షులు జిన్నా లచ్చయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆదివారం మరిపెడ పట్టణ కేంద్రంలోని సాంఘిక సంక్షేమ హాస్టల్లో విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను తెలుసుకున్నారు.కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా సర్వే నిర్వహించారు.ప్రభుత్వం ప్రకటించిన మెనూ ప్రకారంగా హాస్టల్లో అమలు కావటం లేదని విద్యార్థులు మా సర్వేలో వెల్లడించినట్లు తెలిపారు.హాస్టల్లో 15 మరుగుదొడ్లు ఉండగా అందులో ఏదీ సక్రమంగా పనిచేయటం లేదని, నిరుపయోగంగా ఉన్నాయని , వాటిని రిపేర్ చేసి వినియోగంలోకి తేవాలని విద్యార్థులు కోరారు.ప్రతి ఆదివారం విద్యార్థికి 150 గ్రాముల చికెను పెట్టవలసింది ఉండగా,కేవలం మూడు ముక్కలు వేసి వార్డెన్లు దులుపుకుం టున్నారని విద్యార్థులు మా దృష్టికి తీసుకొచ్చినట్లు లచ్చయ్య ఆరోపించారు. త్రాగే నీరు, రోజువారీగా వాడే వాటర్ లో శుభ్రంగా లేవని ట్యాంకులలో నాచు పెరిగిపోయిందన్నారు. దీంతో విద్యార్థులకు దురద, గజ్జి తో ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థులు తమ దృష్టికి తీసుకువచ్చారు. హాస్టల్ కు ప్రతివారం హెల్త్ క్యాంపులు నిర్వహించాల్సి ఉండగా,ఒక్కసారి కూడా రాలేదని తెలిపారు.అంతేగాక సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల వినోదాలకు,విద్యకు, సంస్కృతి సంప్రదాయాలకు దూరం చేస్తున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.హాస్టల్లో గ్రంథాలయాన్ని నెలకొల్పాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు ఉన్నప్పటికీ దానిని అమలు చేయడం లేదని లచ్చయ్య తెలిపారు.పిల్లలకు రావలసిన నోటుబుక్స్,బట్టలు,బెడ్ షీట్, ప్లేట్లు,గ్లాసులు,కొత్త విద్యార్థులకు ఇవ్వలేదని వారికి వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం చెబుతున్న దానికి విద్యార్థులకు ఇస్తున్న దానికి పొంతనలేదని లేదని విమర్శించారు.విద్యార్థులకు ఇవ్వాల్సిన సభ్యుల బిల్లులు ఇంతవరకు ఇవ్వలేదని, గత సంవత్సరం మొత్తంలో కేవలం 125 రూపాయల సోబిల్లులు ఇచ్చినట్లువిద్యార్థులు తెలిపారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి సంక్షేమ హాస్టల్లో సమస్యలను వెంటనే పరిష్కరించాలని, లేనియెడల విద్యార్థులం దరితో ఉద్యమానికి శ్రీకారం చుడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ మరిపెడ పట్టణ నాయకులు గంగుల వెంకటేష్, పత్తిపాటి వినయ్,బాష్పంగు వికాస్, తదితరులు పాల్గొన్నారు.

**కెవిపిఎస్ నూతన కమిటీ ఎన్నిక**

సాంఘిక సంక్షసంక్షేమ హాస్టల్ బాలుర వసతి గృహంలో విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులుగా భూక్య వీరేందర్ నాయక్, ఉపాధ్యక్షులుగా వాంకుడోత్ హరికిషన్,కార్యదర్శిగా జరుపుల గణేష్,సహాయ కార్యదర్శిగా అజ్మీర సంతోష్, కోశాధికారిగా మున్సిపాలిటీ పట్టణానికి చెందిన జాటోత్ జగన్ ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గ సభ్యులుగా 20 మంది ఉన్నారు.

# చారు మంజుధార్ ఆశయాలను కొనసాగిద్దాం

**సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్**



టేకుమట్ల జూలై 28 మేజర్ న్యూస్ సూర్య : చారు మంజుదారు ఆలోచనలను, ఆశయాలను కొనసాగించాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ యువతకు పిలుపునిచ్చారు.దేశంలో ఎంఎల్ పార్టీ వ్యవస్థాపకులు కామ్రేడ్ చారు మంజుధార్ 52వ వర్ధంతి కార్యక్రమాన్ని టేకుమట్ల మండల కేంద్రంలో నిర్వహించారు. అనంతరం సిపిఐ ఎంఎల్ లిబరేషన్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్ మాట్లాడుతూ దేశంలో ఎమర్జెన్సీ కాలంలో ఎన్నో నిర్బంధాలను ఎదుర్కొని దేశవ్యాప్తంగా పార్టీని విస్తరించడానికి పీడితుల పక్షాన పోరాడి తమ విధానాన్ని కొనసాగించారు ఫాసిస్ట్ శక్తులకు సింహ స్వప్నంగా మారారు ఎప్పుడూ పీడితుల ప్రక్షాన నిలబడి ఎన్నో ఉద్యమాలు నిర్వహించినటువంటి గొప్ప నాయకుడు ఆయన నిర్మించినటువంటి పార్టీ బీహార్ రాష్ట్రంలో 12 మంది ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీ ఒక్కరు ఇద్దరు పార్లమెంటు సభ్యులు గెలుచుకోవడం జరిగింది పార్లమెంటు లోపట బయట అనేక ఉద్యమాలు నిర్వహించడం జరుగుతుంది దేశంలో అధికారంలో ఉన్న బిజెపి సంపన్నుల పక్షాన నిలబడి నిరుపేదల కార్మికుల హక్కులు కాపాడంలో విఫలమైంది అని అన్నారు కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ జిల్లా కమిటీ సభ్యులు కసర వేణి కుమార్,సాద శ్రీనివాస్ కార్మిక సంఘ నాయకులు అంబాల ఆనందం మారపల్లి కొమురయ్య మచ్చ రాజయ్య ఎలుకటి కుమార్ సంజీవ్ అఇఖిఅ... విద్యార్థి సంఘం జిల్లా నాయకుడు చెరిపెల్లి విజయ్ పాల్గొన్నారు.

# సైనిక పాఠశాలలో మెడికల్ క్యాంప్

**జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు**

**ఉపాధ్యాయులకు విద్యార్థులకు**

**సిపిఆర్ పైన అవగాహన**

ఖానాపూరం జులై 28,మేజర్ సూర్య న్యూస్ : తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల సైనిక పాఠశాల అశోక్ నగర్లో జిల్లా కలెక్టర్ సత్య శారదా మేడం ఆదేశాల మేరకు వరంగల్ జిల్లా డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ వెంకటరణన






వారి వైద్య బృందంతో కలిసి మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసినారు. అదేవిధంగా విద్యార్థులకు మరియు పాఠశాల ఉపాధ్యాయులకు సిపిఆర్ పైన అవగాహన కల్పించారు. ఈ మధ్యకాలంలో చాలామందికి ముఖ్యంగా యువత కూడా గుండెపోటుతో మరణిస్తున్నారు మన కళ్ళ ముందు ఎవరికైనా గుండెపోటు వచ్చినట్లయితే వారికి ఏ విధంగా సిపిఆర్ చేయాలి వారి ప్రాణాలు ఏ విధంగా కాపాడాలి అనే విషయాలను ప్రాక్టికల్ గా చేసి చూపించారు. వాయు మార్గం, శ్వాస ప్రసరణ, షాక్, డిపిబ్రిలేషన్ తదితర వాటికి సిపిఆర్ చికిత్స చేసి ప్రాణాలు కాపాడవచ్చు అన్నారు. ఆరోగ్య సిబ్బంది కాకుండా ప్రతి పౌరుడు సిపిఆర్ చికిత్స విధానంపై అవగాహన




పెంపొందించుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరికి గుండె ఆరోగ్యం ఎంతో అవసరం అని, గుండెకు సంబంధించిన సమస్యలను ఎదుర్కోవడం వలన తీర్ఘకాలికంగా భాధపడాల్సి వస్తుందని, ముందుగా ఎలాంటి చర్యలు తీసుకోవాలి దాంతో పాటు సరైన జీవన విధానం, ఆరోగ్యకరమైన ఆహారం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం వంటివి చేయాలని ఆయన సూచించారు. తదనంతరం పాఠశాల విద్యార్థుల కొరకు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసి నారు. గత 15 రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా తగు జాగ్రత్తలు సూచిస్తూ మెడికల్ కిట్లు మరియు మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గోపాల్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్, డాక్టర్ ప్రకాష్ డిప్యూటీ డిఎంహెచ్ఓ, డాక్టర్ అరుణ్ కుమార్ మెడికల్ ఆఫీసర్, డాక్టర్ జ్యోతి మెడికల్ ఆఫీసర్ ఖానాపూర్, పాఠశాల ప్రిన్సిపల్ జి. సురేందర్, డైరెక్టర్ కల్నల్ వై.శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ సాయిలు మరియు వైద్య సిబ్బంది పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రతిభతో ఇన్నో వేటర్స్‌గా రాణించాలి



జనగామ జిల్లా ప్రతినిధి ,జూలై 28, మేజర్ న్యూస్: ప్రతిభ తో ఇన్నో వేటర్స్ గా రాణించాలని జనగామ నియోజకవర్గ శాసనసభ్యుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారంజనగామ జిల్లా కేంద్రంలోని శాసన సభ్యుల క్యాంపు కార్యాలయంలో ఇన్నోవేటర్ కో ఆర్డినేటర్ కల్యాణి ఆధ్వర్యంలో ఇన్నోవేటర్ ప్రచార పోస్టర్ ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఇన్నోవేటర్ కోఆర్డినేటర్ జిల్లాలో చేపడుతున్న ప్రచార కలాపాలను అడిగి తెలుసుకున్నారు. ఆసక్తి గల ప్రతి ఒక్కరిని ఇన్నో వేషన్ వైపు మరణించేలా చర్యలు తీసుకోవాలని కోఆర్డినేటర్ను ఎమ్మెల్యే కోరారు. చదువుతో ఎటువంటి సంబందం లేకుండా తెలివితేటలు ప్రాతిపదికగా సృజనాత్మకత తో కొత్త అంశాలను వెలుగులోకి తెచ్చేందుకు ఇన్నోవేటర్ అవిష్కృతులుగా పేరొందాలని, జిల్లా కీర్తిని ఇనుమడింప జేయాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.

## బిసి హాస్టల్ నూతన భవనం నిర్మించాలి


### భవనం పైకప్పు నుండి పెచ్చులూడిపడుతున్నాయి

### వర్షంతో గోడల నుండి నీళ్లు కురుస్తున్నాయి

### డార్మెటరీ లేక విద్యార్థుల అవస్థలు

### నిద్రమత్తులో విద్యాశాఖ అధికారులు

### డిఎస్ఎ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ




కమలాపూర్ జులై 28 మేజర్ న్యూస్ :హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోనీ బీసీ బాలుర సంక్షేమ హాస్టల్ ను ఆదివారం డెమోక్రాటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ నాయకులు సందర్శించారు. విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డెమొక్రాట్ స్టూడెంట్ అసోసియేషన్ హన్మకొండ జిల్లా కన్వీనర్ ఉప్పుల శివ మాట్లాడుతూ కమలాపూర్ బిసి హాస్టల్ నిర్మించి దాదాపు 25 సంవత్సరాలు అవుతుందని ప్రస్తుతం ఈ హాస్టల్ చిన్న చిన్న వర్షాలకే హాస్టల్ గదులలో గోడల నుండి నీళ్ళు కురుస్తున్నాయని అన్నారు. భవనం పై పెచ్చులు ఎప్పుడు ఊడిపడపోతాయే తెలియని దుస్థితి నెలకొందన్నారు. గతంలో ఈ హాస్టల్లో పెచ్చులు ఊడిపడిన ఘటనలు ఉన్నాయని అధికారులు నాసిరకంగా మరమత్తులు చేసి చేతులు దులుపుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రస్తుతం ఈ భవనం శిథిలావస్థలో ఉందని ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని పరిస్థితిలో విద్యార్థులు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని కంటి నిండా నిద్రపోవడం లేదని అన్నారు. హాస్టల్లో విద్యార్థులకు డార్మెటరీ సరిగా లేదని వర్షం నీరు లోపలికి వస్తే పడుకోవడానికి చోటు లేదన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉన్నందున పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. అధికారులు నిద్రమత్తులో ఉన్నారని హాస్టల్లో సందర్శించడంలో అలసత్వం వహిస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విద్యార్థుల సంక్షేమం కోసం నూతన బిసి వసతి గృహాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో డెమొక్రటిక్ స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆమరణ నిరాహార దీక్ష చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిఎస్ఎ జిల్లా నాయకులు నాగరాజు, సుచేందర్, అఖిలేష్, సిద్ధూ విద్యార్థులు పాల్గోన్నారు.

# శిథిలావస్థలో ఉన్న ఇండ్లను ఖాళీ చేయాలి

### ప్రజలు అధికారులకు సహకరించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్



ములుగు, సూర్యప్రతినిధి జులై 28 (మేజర్ న్యూస్): శిథిలావస్థలో ఉన్న ఇండ్లను ఖాళీ చేయాలని, వర్షాలు, వరదల పట్ల ప్రజలు, అధికారులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. జిల్లా వ్యాప్తంగా కురిసిన భారీ వర్షం వల్ల, ఎగువ కురుస్తున్న వర్షాలకు గోదావరి హై లెవెల్ కు పెరుగుతూ తగ్గుతున్నదని అన్నారు. జిల్లాలో లోతట్టు గ్రామాల ప్రజలను ముందస్తుగా అప్రమత్తం చేస్తూ, శిథిలావస్థలో ఉన్న ఇండ్లను గుర్తించి, సమీప బంధువు ల దగ్గరికి, పునరావాస కేంద్రాల్లోకి, పంపడం జరుగుతుందని, మంగపేట మండలం బ్రహ్మణపల్లి గ్రామ పంచాయతి పేరకులకుంట హ్యాబిటేషన్, పాంద్ర వెంకటరమణ, భర్త మల్లేశం, గృహము శిథిలావస్థ లో ఉన్న విషయం గ్రహించి మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శి ముందస్తుగా ఇంట్లో ఉన్నవారిని, ఇంటిలో ఉన్న విలువైన సామాగ్రిని 25న సంబంధిత బంధువుల ఇంటికి తరలించడం జరిగినదని, ఈనెల 27న అర్ధరాత్రి 2 గంటల ప్రాంతంలో ఆ ఇంటి గోడ కూలీ పోయినదని అధికారుల సూచనల ప్రకారం ముందస్తుగా ఇంటి నుండి తరలి వచ్చినందున ఎటువంటి ప్రాణ నష్టం గాని ఆస్తి నష్టం గాని జరగలేదని ఆయన పేర్కొన్నారు. జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంత ప్రజలు స్వచ్ఛందంగా శిథిలావస్థలో ఉన్న ఇండ్లను ఖాళీ చేసి అధికారులకు సహకరించాలని కలెక్టర్ ప్రకటనలో తెలిపారు. వర్షాకాలం దృష్ట్యా తక్షణ సహాయం కొరకు ఐటిడిఏ ఏటూరు నాగారంలో కంట్రోల్ రూమ్ సెల్ నెంబర్. 6309842395. ల్యాండ్ లైన్ నెంబర్ 08717-293246 లకు సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. కంట్రోల్ రూమ్లో 24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్టుల వారిగా అందుబాటులో ఉంటూ, వర్షానికి, జలమాయమైయ్యే ప్రాంతాల సమస్య కు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత శాఖల అధికారులను తక్షణ పరిష్కార నిమిత్తం పంపడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం విజయవంతం



### ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకున్న 400 మంది రోగులు



కమలాపూర్ జూలై 28 మేజర్ న్యూస్ :ఆదివారం కమలాపూర్లో ఎస్ జె స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరానికి మండలంలోని పలు గ్రామాల ప్రజలు హాజరై వైద్యసేవలు పొందారు. ఈ శిబిరంలో రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో కార్డియాలజీ, ఈఎన్టీ, గైనకాలజీ, ఫిజియోథెరపీ సహా వివిధ రంగాలకు చెందిన వైద్యులు పాల్గొన్నారు. ఈ ప్రాంతంలో నిరుపేదలు అధిక సంఖ్యలో ఉంటారని నిరుపేదలకు నాణ్యమైన వైద్యం అందించడమే ఈ శిబిరం లక్ష్యం అని ఎస్ జె ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు. వైద్య శిబిరం విజయవంతమైందనీ అనేక మంది రోగులు ఉచిత వైద్య సేవల ద్వారా లబ్ది పొందారనీ పేర్కొన్నారు. భవిష్యత్తులో ఎక్కువ మంది జనాభాకు చేరువయ్యేందుకు ఇలాంటి శిబిరాలు మరిన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి మంచి ఆదరణ లభించిందనీ అన్నారు. ఆరోగ్య సంరక్షణను మరింత అందుబాటులోకి తీసుకురావడంలో నిర్వాహకులు చేసిన కృషికి పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్య నిపుణులు లావణ్య, అసిఫ్ ఇక్బాల్, అనూష, రాకేష్, భక్తవరాజి, రెహమాన్ ఖాన్, సిస్టర్ లు రాణి, సంధ్య, ఎస్ జె నిర్వహకులు నాగరాజు, శ్రీకాంత్, కొలిపాక నాగరాజు, వైనాల సుభాష్ తదితరులు పాల్గొన్నారు.